

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 59 | బుధవారం 10, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# అందరికీ మేలు రాజు హయాంలోనే

- స్వార్థ రాజకీయాలు పనిచేయవు
- వైసీపీకి మేలు చేసేందుకు కుల రాజకీయాలు
- టిడిపి ఇన్చార్జ్ ఆధ్వర్యంలో అందరికీ సమన్యాయం
- బలిజ సమ్మేళనం అని చెప్పి ఇన్చార్జి పై ఆరోపణలు అర్థరహితం
- వ్యక్తిగత ద్వేషంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు
- పాత్రికేయులకు కూడా కులం రంగు పులుముతారా?

రాజంపేట,(ప్రజా సీమ) బలిజ సమ్మేళనం అని చెప్పి టిడిపి ఇన్చార్జి పై వ్యక్తిగత విమర్శలు చేయడం చూస్తుంటే సైకిల్ తొక్కుతూ గోడ్డలి పార్టీకి పనిచేస్తున్నట్లు కొందరి నాయకుల తీరు కనిపిస్తుందని, అందరి కి మేలు రాజు హయాంలోనే జరుగుతుందని, రాజకీయంగా నిత్యం ప్రజల్లో ఉండే నాయకున్ని ఏదో ఒక విధంగా అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీ డైరెక్షన్లో కొందరు నాయకులు పనిచేస్తున్నారని, ఎందుకు కులం రంగు కులముతో తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని మొసలి కన్నీరు కారుస్తున్నారని, టిడిపి ఇన్చార్జ్ పై ఆరోపణలు చేసేందుకు ఏమీ లేనందున, ప్రజల్లో రోజురోజుకీ ఆయనకు వస్తున్న ఆదరణ చూసి వైసీపీ పార్టీకి మేలు చేసేలా కొందరి డైరెక్షన్లో కుల రాజకీయాలు చేస్తూ కొందరు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పై కావాలని విమర్శలు చేస్తూ వైసీపీకి తొత్తులుగా పనిచేసే కొందరు తమ స్వార్థం కోసం కులాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి రాజకీయాలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టీడీపీ బలిజ నాయకులు హెచ్చరించారు. ఆదివారం నాడు రాజంపేటలో జరిగిన బలిజ సమావేశంలో పాల్గొన్న చాలామంది బలిజల సమస్యలు, ఐక్యంగా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలు మాట్లాడతారని సమావేశానికి వెళ్లారని, అయితే అక్కడ కొందరి వ్యక్తిగత ద్వేషాలను బయటపెడుతూ రాజంపేట ఇన్చార్జి పై విషం కక్కడం చూసి చాలామంది సమావేశంలో నుండి బయటకు వచ్చేసారని, అందరికీ మేలు చేస్తూ అన్ని వర్గాలను, కులాలను సమానంగా చూస్తున్న ఇన్చార్జి పై ఇలా ఆరోపణలు చేయడం తగదని, రాజంపేట నియోజకవర్గం లో ఎంతోమంది బలిజ నేతలకు పదవులు దక్కాయని, గతంలో ఎమ్మెల్యే ఎంపీగా కూడా పనిచేశారని, అప్పుడు పోటీ చేసిన సమయంలో కూడా అన్ని కులాలు వర్గాలు ఓట్లు వేస్తేనే గెలిచామని, ప్రాధాన్యత దక్కకపోతే అందరం కలిసి మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి కానీ అలా కాకుండా వైసిపికి మేలు జరిగేలా రాబోయే ఎన్నికల్లో వారికి మేలు చేయాలని ఉద్దేశంతోనే కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని, బలిజలలో కూడా వివిధ రకాల జోడిస్తూ విలేకరులు కూడా అవమానించేలా వ్యవహరిస్తున్న వారిపై అదే రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని వారు తెలియజేశారు.

**శకుని లా తయారయ్యారు**

టిడిపి పార్టీలో కొందరు నాయకులు శకుని ఇలా తయారయ్యారని, డబ్బులు కోసం ఎంతకైనా దిగజారుతున్నారని, ఇప్పటివరకు చాలా ఓపిక పట్టామని, ఇకపై నోరు జారితే అలాంటి శకునుల బతుకు బయట పెట్టవలసి వస్తుందని, ఇప్పటికే వారి బాధితులు లబోదిబోమంటున్నారని, అతి త్వరలోనే వారికి బుద్ధి చెప్తామని, ప్రతి విషయంలో నువ్వు వేలు పెడుతూ పార్టీకి నష్టం కలిగించేలా ఇతర పార్టీలతో కుమ్మక్కై శకునిలా వ్యవహరించే నాయకులపై చర్యలు తీసుకోవాలని, ఇకపై టిడిపికి ఇతర కులాలకు నష్టం కలిగించేలా వ్యవహరించే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు తెలియజేశారు.



వైసీపీతో కుమ్మక్కై వారికి మేలు చేసే నాయకులే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, అసలు తమకు ఏమి అన్యాయం చేశారు మాట్లాడుతున్న నాయకులు తెలపాలని, పనిచేసే చాలామంది నాయకులకు పదవులు అందించారని, ఒకవేళ ఏమైనా సమస్యలు ఉంటే అధిష్టానానికి ఫిర్యాదు చేసుకోవాలి కానీ కావాలని అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలంటే అదే రీతిలో జవాబు చెప్పవలసి వస్తుందని వారు తెలియజేశారు.

**మిస్టర్ క్లీన్ గా జగన్ రాజు**

రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా ఉన్న చమర్తి జగన్ మోహన్ రాజు నిత్యం ప్రజల్లో ఉంటూ ముందుకు వెళ్లడం కొందరు కోవర్టుకు నచ్చడం లేదని, అందుకే వైసిపి వారు ఆడించే ఆటలో పావులుగా మారుతున్నారని, వ్యక్తిగతంగా కానీ, పార్టీ పరంగా గాని రాజుపై విమర్శలు చేయలేరని, అలాగే ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేవని, అందుకే రాజంపేట లో ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న వ్యక్తిపై కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని, అందుకు బలిజలకు న్యాయం జరగలేదని మాట్లాడుతూ తమ కులాన్ని అడ్డం పెట్టుకొని చేస్తున్న రాజకీయాలు చూస్తుంటే బాధ కలుగుతుందని, ఇప్పటికే చాలామంది ఇతర కులాల వారు నవ్వుతున్నారని, ప్రతి పార్టీకి అన్ని కులాలు ఓట్లు వేస్తేనే గెలుస్తారు అన్న కనీస జ్ఞానం లేకుండా కొందరు వ్యవహరించడం బాధాకరమని, పార్టీకి ఏమాత్రం ఉపయోగపడింది కొందరు నాయకులు నిరంతరం సొంత నాయకులనే దోపిడీ చేస్తూ తమ పబ్బం గడుపుకుంటూ సోషల్ మీడియా ద్వారా పార్టీకి నష్టం కలిగించే వ్యవహారాలు నడపడం బాధాకరమని, తప్పనిసరిగా అలాంటి వ్యక్తులకు తగిన గుణపాఠం చెబుతామని, టిడిపి ఇన్చార్జి పై ఆరోపణలు చేస్తే మాత్రం ఈసారి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఒకవేళ నిజంగా మీకు అన్యాయం జరిగిందంటే అది ఎలా జరిగింది దానికి కారణమేమిటి అని వివరించాలని, అలాకాకుండా మైక్ ఉందని ఇష్టారాజ్యంగా మాట్లాడితే అదే రీతిలో సమాధానం చెబుతామని వారు హెచ్చరించారు.

# కలానికి కులం లేదు

- జర్నలిస్ట్ ల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు
- చెప్పినట్టు రాయడానికి జర్నలిస్టులు పాలేరులు కాదు,,
- జర్నలిస్టులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు
- బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తే అదే రీతిలో సమాధానం ఉంటుంది



రాజంపేట(ప్రజా సీమ) కలానికి కులం లేదని, ఎటువంటి జీత బత్యాలు లేకపోయినా సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఏపీయూడబ్ల్యూజే నాయకులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఇటీవల జర్నలిస్టులపై వ్యక్తిగత దూషణలకు దిగిన వ్యవహారాలపై ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేటలో రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, అధికారులు జర్నలిస్టులను బెదిరించాలని నూతన వరవడికి శ్రీకారం చుడుతున్నారేమోనని సందేహం వెలబుచ్చారు. రాజకీయ నాయకులకు, అధికారులకు వారు నిర్వహించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని పోవడమ కర్తవ్యంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమం నీర్వహించే నిర్వాహకులు వారు కార్యక్రమంలో మాట్లాడిందంతా రావాలని పాల్గొనోళ్ళ పేర్లన్నీ రావాలని ఆశించడం సరైన పద్ధతి కాదన్నారు. ఎందుకంటే పత్రికలు అనేటివి పాంప్లెట్లు కావని గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టులు అక్కడ జరిగిన కార్యక్రమాన్ని తమదైన శైలిలో వార్తను డెస్క్ కు పంపితే పత్రికా యాజమాన్యాలు వారి నియమ నిబంధనలకు అనుగుణంగా వార్తను ప్రచురిస్తారని, తెలియనివారు ఇప్పుడైనా గుర్తించాలన్నారు. వార్తలను కవర్ చేసే జర్నలిస్టులపై వ్యక్తిగతంగా దోషములు చేసిన సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టిన బెదిరించిన సహించేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టు రాసిన వార్త మీ దృష్టిలో తప్పుగా అనిపిస్తే మీకున్న హక్కుల ప్రకారం మీరు చర్యలు చేపట్టొచ్చన్నారు. జర్నలిస్టును బెదిరిస్తే ఇకమీదట తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమన్నారు. ఇటీవల రాజంపేటలో జర్నలిస్టులను బెదిరించడం అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో వ్యక్తిగతంగా దోషములు చేయటం కొత్తగా మొదలు కావడ బాధాకరమన్నారు. జర్నలిస్టులను ఏ విధంగా గౌరవించాలో సీనియర్ నాయకులు చూసి ఇప్పుడున్న నాయకులు అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు సుబ్బ నరసింహులు, సీనియర్ పాత్రికేయులు కొత్తపల్లి గణేష్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా యూనియన్ నాయకులు మండ్ల శ్రీహరి, ఓబులేసు, రాయలు, ఉదయగిరి కళ్యాణ్, నాగేంద్ర ప్రసాద్, పెయ్యల శివ, దుర్గయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# గ్యాస్ ధరల మోత -- ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ధరలు తగ్గించే వరకు పోరాటాలు కొనసాగుతాయి -- సిపిఐ, సిపిఎం వామపక్షాల డిమాండ్




రాజంపేట (ప్రజా సీమ): రాజంపేట బైపాస్ రోడ్డులో ఈరోజు ఉదయం 10 గంటలకు పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మరియు నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో భాగంగా ఆటోను తాడుతో లాగడం, గ్యాస్ బండ భుజాన మోసే వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి చిట్వేల్ రవికుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రపంచంలో ఎక్కడో జరుగుతున్న యుద్ధాలను కారణంగా చూపుతూ దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతోందని ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచబోమని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అనంతరం పశ్చిమాసియా యుద్ధాలను కారణంగా చూపుతూ పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిందని వారు ఎద్దేవా చేశారు. ఫలితంగా పెట్రోల్ రూ.117, డీజిల్ రూ.105, గ్యాస్ సిలిండర్ రూ.3400కు చేరిందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ తగ్గింపును ప్రజలకు చేరవేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పెరిగిన ధరల నేపథ్యంలో పన్నులు తగ్గించకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పరమయ్య సుబ్రహ్మణ్యం, రమణ, భాష సాయికుమార్, మాతయ్య, శివ, సీఐటీయూ పట్టణ కన్వీనర్ పివి రమణ, కే. ప్రసాద్, ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం అత్యంత బాధాకరం

## - మృతులకు రూ.కోటి పరిహారం చెల్లించాలి
## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఈ ఘటన దేశ వ్యాప్తంగా కార్మిక భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పేర్కొన్నారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రతి కుటుంబానికి రూ. 1 కోటి పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి, పూర్తి ఆరోగ్యం సాధించే వరకు అన్ని వైద్య ఖర్చులను యాజమాన్యం భరించాలని కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో కార్మిక భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మద్యం గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు కూడా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుస్తున్న ఈ కార్మికులకు కనీస భద్రతా సౌకర్యాలు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం, కాంట్రాక్ట విధానాలను పెంచడం, శాశ్వత ఉద్యోగాలను తగ్గించడం వల్ల కార్మిక భద్రత తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. కార్మికుల ప్రాణాలను కాపాడే దిశగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని, కార్మిక సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మదనపల్లి మద్యం గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు గౌడౌనులో మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని శాశ్వత ప్రభుత్వ గోడౌన్ నిర్మించాలని కోరారు. పని భద్రత కల్పించాలి, ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలి, ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి, కార్మిక చట్టాల ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని సమయంలో ప్రమాదాలు జరిగితే తగిన నష్టపరిహారం చెల్లించే విధానం తీసుకురావాలని కోరారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల ప్రాణాలు, హక్కులు, భద్రత కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, హమాలీలు నరేష్, సుధాకర్, హేమంత్, కుబేరన్, విజయ్ కుమార్, మనోహర్, శివకుమార్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భావన ఋషి గుడి వీధి నందు సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన: ఎంపీపీ బాబుల్ రెడ్డి



పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలోని భావనా ఋషి దేవస్థాన వీధిలో మంగళవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ప్రారంభించారు. భావనా ఋషి దేవాలయం ముందు వర్షపు నీరు నిల్వ ఉండటంతో శివాలయం, భావనా ఋషి గుడికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపీపీ బాబుల్ రెడ్డి పలుమార్లు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ మేడా రఘునాథరెడ్డి ప్రత్యేక చొరవతో రూ.9 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, దేవస్థాన కమిటీ సభ్యులు ప్రజల సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేసిన ఎంపీ మేడా రఘునాథరెడ్డికి, కృషి చేసిన ఎంపీపీ బాబుల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలు మాజీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, వివర్స్ వింగ్ అధ్యక్షులు బోగా పార్థసారధి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీనివాసులు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు బీకే మణి, సామా రాంబాబు, సిద్ధారెడ్డి, హరి తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, భావనా ఋషి దేవస్థానం కమిటీ సభ్యులు, నూకల చంద్రకుమార్ మామిళ్ళసురేష్ . అవ్వరు సింగరయ్య. బాలసుబ్రమణ్యం. జయరాం సురేష్ .గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా వైకాపా నేత హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
## - ఘనసన్మానాలతో శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యకర్తలు









మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీఎండిసి మాజీ డైరెక్టర్,వైఎస్ఆర్సిపి యువనేత హరీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మదనపల్లి పట్టణంలోని ఆయన నివాసం వద్ద మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు పీలేరు,మదనపల్లి నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో వైకాపా నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు అనుగుణంగా ప్రజల శ్రేయస్సు కోసం హరీష్ రెడ్డి అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారన్నారు. అంతేకాకుండా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. నాయకులు,కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారన్నారు. వైఎస్సార్సీపీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ,కార్యకర్తల సంక్షేమమే తన సంక్షేమంగా భావిస్తున్న హరీష్ రెడ్డి భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ తనపై అంతులేని అభిమానం చూపిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు. భవిష్యత్తులోను అందరి ఆదరాభిమానాలు తనపై ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితమవుతానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,వైకాపా యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఇతర పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అనంత పార్టీ నాయకులు,కార్యకర్తలకు విందు భోజనం ఏర్పాటు చేశారు.

# మిట్స్ యూనివర్సిటీ విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ

## - మోకాలి జబ్బులను తక్షణమే గుర్తించే స్మార్ట్ ఆధార పరికరం రూపకల్పన






మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)కు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) నాలుగో సంవత్సరం విద్యార్థులు వినూత్న ఆలోచనతో స్మార్ట్ నీ బ్రేస్ ఫర్ ఇన్‌స్టంట్ ఇంజరీ డిటెక్షన్ అనే ఆధునిక ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టును మంగళవారం అభివృద్ధి చేశారు. విద్యార్థులు సి.నందిని,కె.నందిని మరియు కె.నందినిలు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాజశేఖరన్,పర్యవేక్షణ లో ఈ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) ఆధారిత ధరించగలిగే స్మార్ట్ పరికరాన్ని రూపొందించారు. మోకాలి గాయాలను ప్రారంభ దశలోనే గుర్తించి,వాటిని నిరంతరం పర్యవేక్షించేందుకు ఈపరికరం ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ స్మార్ట్ బ్రేస్ అధునాతన పరికరంలో అమర్చిన మాయిశ్చర్ సెన్సర్ ద్వారా మోకాలిలో ఏర్పడే వాపు మరియు మోకాలి గుజ్జు పేరుకు పోయిన పరిస్థితులను గుర్తించవచ్చునన్నారు. అలాగే జైరోస్కోప్ సెన్సర్ ను మోకాలి కదలికలను విశ్లేషించి అవసరమైన సమాచారాన్ని సేకరించేందుకు ఉపయోగించమని వారన్నారు. ఈ వివరాలను ఆర్డినో మైక్రోకంట్రోలర్ విశ్లేషించి ఏవైనా అసాధారణ మార్పులు గుర్తించిన వెంటనే బజర్ ద్వారా హెచ్చరికను అందించడంతోపాటు ఎల్‌సీడీ డిస్‌ప్లేపై సమాచారాన్ని ప్రదర్శిస్తుందన్నారు. అదేవిధంగా నోడ్‌ఎంసీయూ వై-ఫై మాడ్యూల్ సహాయంతో సేకరించిన సమాచారాన్ని క్లౌడ్‌కు పంపించి,మొబైల్ యాప్ ద్వారా వినియోగదారులు మరియు వారి సంరక్షకులకు తక్షణ సమాచారంచేరే విధంగా ఈ వ్యవస్థను రూపొందించారని విద్యార్థులు తెలిపారు. మోకాలి గాయాలను ముందుగానే గుర్తించి తక్షణ వైద్య సహాయం పొందేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని విద్యార్థులు తెలిపారు. ముఖ్యంగా క్రీడాకారులు,వృద్ధులు మరియు పునరావాస చికిత్స పొందుతున్న రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ ప్రాజెక్టును భవిష్యత్తులో మరింత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిస్థాయి ఆరోగ్య సంరక్షణ పరిష్కారంగా తీర్చిదిద్దనున్నట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల వినూత్న ఆలోచనను అభినందించిన ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సంజయ్ కుమార్ గౌరె,ఇటువంటి పరిశోధనాత్మక ప్రాజెక్టులు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాల అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ పరికరాన్ని రూపొందించిన విద్యార్థులను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి అభినందించారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్ టి.మాధవి

## - ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచనలు



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.మాధవి మంగళవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి.మాధవి జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మదనపల్లి మండల పరిధిలోని రెవెన్యూ శాఖ పనితీరు,ప్రజా సమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు,జిల్లా అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాధవి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోరప్రమాదం దురదృష్టకరం

## - మృతుల కుటుంబాలకు రూ.కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి
## - మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అమ్మద్ డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోరప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం పట్ల మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మంగళవారం మదనపల్లె అవెన్యూ రోడ్డులోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జింకా వెంకట చలపతి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్.రెడ్డితోకలిసి మాట్లాడారు. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లోని స్టీల్ మెల్టింగ్ షాప్–2 (ఎస్.ఎం.ఎస్–2)లో హాట్ మెటల్ బకెట్లు కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ప్రమాదంలో గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి,వారి ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడం బాధకరమని వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి,గాయపడిన వారికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేవలం రూ.25 లక్షలు పరిహారం ప్రకటించడాన్ని తప్పు పట్టారు.జగన్మోహన్ రెడ్డి సిఎంగా వున్న సమయంలో పాలిమర్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగితే రూ.కోటి పరిహారం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని,భద్రతా ప్రమాణాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రయివేటుపరం చేయాలని చూస్తూ తీవ్ర వ్యతిరేకత రావడంతో అరకొర సిబ్బందితో స్టీల్ ప్లాంట్ నడుపుతోందన్నారు.ఉన్న సిబ్బంది అదనపు పని భారంతో తీవ్ర ఆందోళన మధ్య పనిచేస్తున్నారని ఆరోపించారు.సిబ్బందిని పెంచి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు పూర్వవైభవాన్ని తీసుకురావాలని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు..!

## - సిపిఐ సిపిఎం వామపక్ష పార్టీ నాయకులు.




రైల్వే కోడూరు (ప్రజా సీమ ): పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా తిరుపతి జిల్లా చిట్వేలి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఉదయం 10 గంటలకు వామ పక్ష పార్టీలు ఆధ్వర్యంలో రాస్తా రోకో చేసి రోడ్డు దిబ్బంధం చేయ డం జరిగిందని ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సిపిఎం మండల కన్వీనర్ పందికాళ్ళ మణి. సిపిఐ మండల నాయకులు తిప్పన ప్రసాద్ హాజరు కావడం జరిగినది ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య. పందికాళ్ళ మణి తిప్పన ప్రసాద్మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నెలలోనే నాలుగు సార్లు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.వరుసగా నాలుగు సార్లు ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలపై పెనుభారం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచడం వలన రవాణా చార్జీలు ఎవరీతంగా పెరిగి ప్రజలు నడ్డి విరిసిన ప్రజలపై బండరాయ కేంద్ర ప్రభుత్వం ఏసిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలు ఈ మోదీ పరిపాలనలో బతకలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే పదే పదే ధరలు పెంచుతోందని విమర్శించారు. వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని, ఎక్సైజ్ సుంకాన్ని ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ప్రధాన డిమాండ్లు: 1.నాలుగు సార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. 2.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్సైజ్ సుంకం, వ్యాట్‌లను 50% తగ్గించాలి. 3.పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి. 4.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించాలి అని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో సిపిఐ సిపిఎం వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లి జిలకర సిద్దు సాదక్ భాష చిన్న డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి రవి సామా గంగయ్య. కటారి శంకరయ్య మడగలం ఆనందయ్య కొరముట్ల నాగమణి సుబ్బారెడ్డి నరేష్ సుమన్ బాలాజీ వామపక్ష నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరి ప్రాణం, జీవితం చాలా ముఖ్యం

బాపట్ల, జూన్ 9 : ప్రతి ఒక్కరి ప్రాణం, జీవితం చాలా ముఖ్యం, ప్రయాణా లు ప్రశాంతంగా సాగడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జాతీయ, రాష్ట్రీయ రహదారుల జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. "ఫలోడి యాక్సిడెంట్" కేసులో సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వుల అనుసరించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ నియామకం జరిగింది. జాతీయ రహదారులపై ప్రయాణం సుఖమయంగా సాగడానికి స్థిరమైన నిబంధనలు అనుసరించాలని కలెక్టర్ చెప్పారు. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను 60 రోజుల్లో అమలు చేయాలన్నారు. ఉత్తర్వులను అనుసరించి జిల్లా స్థాయిలో 12 మంది అధికారులతో జిల్లా జాతీయ రహదారి భద్రత టాస్క్ ఫోర్స్ కమిటీ నియమిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాస్థాయి కమిటీ చైర్మన్ గా కలెక్టర్, కో చైర్మన్ గా జిల్లా ఎస్పీ, సభ్యులుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నుంచి ఒక అధికారి, సభ్యులు కన్వీనర్ గా ఆర్ అండ్ బి ఎస్ఈ లేదా ఈఈ లు ఉంటారన్నారు. జాతీయ రహదారులపై అనధికారికంగా వాహనాలను నిలుపుదల చేయడం పూర్తిగా నిషేధించాలన్నారు.

# అత్యంత ఘనంగా ఎస్.టి.యు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - పెద్దసంఖ్యలో హాజరైన యూనియన్ ప్రతినిధులు







మదనపల్లె (ప్రజా సీమ) : ఎస్.టి.యు 80వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎస్టీయు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో మదనపల్లిలోని ఎస్టియు భవన్ నందు ఎస్టీయు జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన,రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళి,డివిజనల్ కన్వీనర్ శ్రీనాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధన,విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల మన్నలను పొందిన రాష్ట్రోపాధ్యాయ సంఘం నేడు 80వ వసంతంలోకి అడుగు వేస్తున్న సందర్భంగా ఎస్టీయు నాయకులకు,కార్యకర్తలకు,ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేశారు.ఎస్టీయూ ఆవిర్భావం నుంచి ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ,విద్యాభివృద్ధి కోసం సంఘం నిరంతరం పోరాడుతోందని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం గత 80 సంవత్సరాలుగా విశేష కృషి చేసిన త్యాగధనుల నిస్వార్థ సేవను కొనియాడారు.ఎస్టీయూ ప్రారంభ దశలో ప్రత్యేక ఉపాధ్యాయుల (స్పెషల్ టీచర్లు) వ్యవస్థ రద్దు,అప్రెంటీస్ విధానానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన నాయకుల అడుగుజాడల్లో నేటి తరం నడుస్తుందన్నారు.ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై,ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన కత్తి నరసింహారెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు.ఉపాధ్యాయులకు సెలవులు,వేతనాలు,పెన్షన్ సౌకర్యాలు కల్పించడంలో ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో గౌరవం పెంచడంలో ఎస్టీయు కృషి చిరస్మరణీయమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప రెడ్డి,ప్రభాకర్,అశోక్,నరసింహులు,శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి రమాదేవి,కుసుమ,ఆశాలత,హారీష్,లక్ష్మీనారాయణ రెడ్డి,శివకుమార్,కేశవ కుమార్,వెంకట ప్రసాద్,మనోహర్ రాజు,ప్రకాష్ రెడ్డి,గురునాథం,బావాజాన్,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఐ రామకృష్ణకి ఏ.ఆర్ డీఎస్పీగా పదోన్నతి

## - ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి





మదనపల్లె (ప్రజా సీమ) : విధి నిర్వహణలో నిబద్ధత,నిరంతర శ్రమ ఉంటే ఉన్నత శిఖరాలు దానంతట అవే వరిస్తాయని నిరూపించారు రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) వి.జె.రామకృష్ణ.అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించి,తనదైన చెరగని ముద్రవేసిన ఆయన నేడు ఏఆర్ డీఎస్పీగా ఉన్నత స్థాయికి ఎదిగారు.పదోన్నతిపై చిత్తూరు జిల్లాకు బదిలీ అవుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన వీడ్కోలు సభను నిర్వహించారు.ఈ ఆత్మీయ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హాజరై రామకృష్ణని స్వయంగా దుశ్శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన యాంటీ–టెర్రర్ ఫోర్స్ ఆక్టోపస్ మరియు నక్సల్స్ ఆపరేషన్స్ కు పెట్టింది పేరైన గ్రేహౌండ్స్ విభాగాల్లో పనిచేసిన విశేష అనుభవం రామకృష్ణ గారి సొంతమన్నారు.

ఆ కఠినమైన శిక్షణ,క్రమశిక్షణ ఆయన పనితీరులో స్పష్టంగా కనిపిస్తాయని,అన్నమయ్య జిల్లాలో అడ్మిన్ ఆర్.ఐగానే కాకుండా జిల్లా సెక్యూరిటీ వింగ్ అధికారిగా,అలాగే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ విభాగానికి ఇన్చార్జిగా అత్యంత కీలక బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వర్తించారని కొనియాడారు.ఆ కఠినత్వం కేవలం ఉద్యోగ ధర్మం మాత్రమేనన్నారు.జిల్లా ఎస్పీ అక్కడున్న ప్రతీ ఒక్కరినీ ఆలోచింపజేసేలా ప్రసంగించారు.పోలీస్ డ్యూటీ నిరంతరం సవాళ్లతో కూడుకున్నదని ముఖ్యంగా వీఐపీల పర్యటనలు,కీలకమైన బందోబస్తుల సమయంలో ఎలాంటి చిన్న పొరపాటు జరిగినా మొత్తం శాఖకు చెడ్డపేరు వస్తుందని,అలాంటి ఒత్తిడి సమయంలో రామకృష్ణ ఎక్కడ ఎలాంటి లోపాలకు తావులేకుండా సిబ్బందిని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ అప్రమత్తం చేశారు.ఆ క్రమంలో ఆయన సిబ్బందిని కాస్త ఇబ్బంది పెట్టి ఉండొచ్చునని,కఠినంగా వ్యవహరించి ఉండొచ్చునని కానీ,అదంతా కేవలం ఉద్యోగ ధర్మం మాత్రమే,పని పర్ఫెక్ట్ గా జరగాలన్న తపన తప్ప అందులో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం ఉండదన్నారు.ఆయన క్రమశిక్షణ,నిబద్ధత నేటి యువ పోలీసులకు గొప్ప రోల్ మోడల్.డీఎస్పీ హోదాలో చిత్తూరు వెళ్తున్న ఆయన అక్కడ కూడా తన పనితనంతో మన్ననలు పొందాలని ఎస్పీ మనసారా ఆకాంక్షించారు.ఇందులో భాగంగా తనకు సన్మానం జరిగిన అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఉద్వేగానికి గురయ్యారు.ఆత్మీయ వీడ్కోలు పలికిన సహచర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా,పనులు సక్రమంగా జరగాలనే ఉద్దేశ్యంతో సిబ్బందిని మందలించి ఉండొచ్చు.కానీ వ్యక్తిగతంగా ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం నాకు ఏకోశానా లేదని,నా ప్రవర్తన వల్ల ఎవరైనా నొచ్చుకుని ఉంటే,నేను ఏమైనా తప్పు చేసి ఉంటే నన్ను పెద్ద మనసుతో మన్నించాలని ఎంతో హుందాగా,వినమ్రంగా కోరారు.ఆయన మాటలకు అక్కడున్న సిబ్బంది అంతా చప్పట్లతో బదులిచ్చారు.ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, ఏఆర్ డీఎస్పీ డి.ఏడుకొండల రెడ్డి ప్రసంగించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కె.సురేష్ కుమార్ రెడ్డి,ఎం.రవికుమార్, ఆర్ఎస్ఐలు,ఏఆర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.రామకృష్ణకి హృదయపూర్వక శుభాకాంక్షలు చెబుతూనే,ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆనందంగా సాగనంపారు.

# వైఎస్సార్సీపీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న హరీష్ రెడ్డి

## - వైసీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి ప్రశంసలు





మదనపల్లె (ప్రజా సీమ) : వైయస్సార్సీపీలో ఏపీఎండిసి మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి సమర్థవంతమైన నేత అని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ప్రశంసించారు.మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లె పట్టణం, ఎన్వీఆర్ లే-అవుట్‌లోని తన నివాసంలో హరిష్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు వైసీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి హాజరై హరిష్ రెడ్డిని శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రెడ్డి ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజాసేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పెద్దిరెడ్డి కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉంటూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తట్టి హరికృష్ణ రెడ్డి,అశోక్ రాయల్,కౌశిక్ రాజు,శివ,అశోక్,శారదా రెడ్డి,షెహనాజ్ బేగంతోపాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ప్రచార కరదీపికల ఆవిష్కరణ

## - మిశ్రమ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం



మదనపల్లె (ప్రజా సీమ) : ఎల్ నిన్యో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ 2026-27 ప్రచార కరదీపికలను మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వాతావరణ మార్పులు,పంటల నిర్వహణ,నీటి వినియోగం,మిశ్రమ పంటలు,జీవ ఉత్ప్రేరకాల వినియోగం వంటి అంశాలపై సమయానుకూలంగా అవగాహన కల్పించడం అవసరమన్నారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలు,ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టుల ద్వారా ఈ కరదీపికలను రైతులకు అందించి విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం విశ్లేషించి రైతులకు శాస్త్రీయ,ఆచరణాత్మక సూచనలు అందించాలన్నారు. డిజిటల్ వేదికలు,మొబైల్ యాప్‌లు, ఎస్ఎంఎస్,వాట్సాప్ వంటి మాధ్యమాల ద్వారా వ్యవసాయ సలహాలు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం, తేమ సంరక్షణ,నీటి నిర్వహణ,దేశవాళీ విత్తనాల వినియోగం,మిశ్రమ పంటల సాగు ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శివన్నారాయణ,సమాచార శాఖ ఏడి సీహెచ్ పురుషోత్తం,వ్యవసాయ శాఖ ఏవో నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప రిమ్స్ హాస్పిటల్ లో రోగుల అష్ట కష్టాలు

## -ఒకే బెడ్‌పై ముగ్గురు రోగులకు చికిత్స..
## -అత్యవసర విభాగంలో దయనీయ పరిస్థితులు







కడప, జూన్ 9(ప్రజాసీమ):కడప జిల్లా ప్రజలకు ప్రధాన వైద్య సేవలు అందిస్తున్న కడప నగరంలో రిమ్స్(జి జి హెచ్) ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. బెడ్ల కొరత కారణంగా ఒకే బెడ్‌పై ముగ్గురు రోగులకు వైద్యం అందిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అత్యవసర వైద్యం కోసం వచ్చిన గాయపడిన రోగులు గంటల తరబడి సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి అత్యవసర విభాగంలో మంగళవారం ఒక రోగిని బెడ్‌పై పడుకోబెట్టి, అదే బెడ్‌పై మరో ఇద్దరు రోగులను కూర్చోబెట్టి చికిత్స అందిస్తున్న పరిస్థితి కనిపించింది. గాయాలతో బాధపడుతున్న రోగులు మూడు గంటలకు పైగా ఒకే బెడ్‌పై కూర్చునే పరిస్థితి ఏర్పడిందని బంధువులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. రోగుల బంధువుల కథనం ప్రకారం, ఒక వ్యక్తికి ముక్కు నుంచి నిరంతరంగా రక్తస్రావం జరుగుతుండగా, అతనికి ప్రత్యేకంగా బెడ్ కేటాయించే అవకాశం లేకపోయింది. వైద్య సిబ్బంది చికిత్స అందిస్తున్నప్పటికీ, సరిపడా బెడ్లు లేకపోవడంతో అతను గంటల తరబడి అసౌకర్యంలోనే ఉండాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దీంతో రోగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అత్యవసర విభాగంలో ఉన్న రెండు గదుల్లో ఒక గదిలో మాత్రమే కొంతవరకు గాలి ప్రసరణ ఉండగా, మరో గదిలో ఉక్కపోత వాతావరణం నెలకొన్నట్లు రోగుల బంధువులు చెబుతున్నారు. గాలి సరిగా అందకపోవడంతో రోగులు, వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వాపోతున్నారు. వేసవి కాలంలో ఈ పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఫోటోల్లో కనిపిస్తున్నట్లుగా ట్రామా కేర్ విభాగంలో ఒకే బెడ్‌పై పలువురు రోగులు ఉండడం, అత్యవసర సేవలపై ఒత్తిడి ఎంతగా ఉందో స్పష్టంగా చూపిస్తోంది. జిల్లా నలుమూలల నుంచి ప్రమాదాలు, అత్యవసర వైద్య అవసరాలతో పెద్ద సంఖ్యలో రోగులు రిమ్స్‌కు రావడం వల్ల వైద్య సదుపాయాలపై భారం పెరిగిందని తెలుస్తోంది. కడప జిల్లాకే కాకుండా పరిసర జిల్లాల ప్రజలకు కూడా సేవలు అందించే కీలక వైద్య సంస్థగా రిమ్స్ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే రోగుల సంఖ్యకు తగిన విధంగా బెడ్లు, అత్యవసర వార్డులు, సిబ్బంది, మౌలిక వసతులు పెంచకపోతే ఇలాంటి పరిస్థితులు మరింత తీవ్రతరమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే అత్యవసర విభాగంలో అదనపు బెడ్లు ఏర్పాటు చేయడం, గాలి ప్రసరణకు తగిన ఏర్పాట్లు చేయడం, ట్రామా కేర్ విభాగాన్ని విస్తరించడం, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని రోగుల బంధువులు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రిమ్స్ వైద్యాధికారులు ఈ అంశంపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు కీలకమైన రిమ్స్ ఆసుపత్రిలో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై రోడ్డెక్కిన సిపిఐ, వామపక్షాలు..

## -కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాస్తారోకోలి



రైల్వే కోడూరు (ప్రజా సీమ ):కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ సిపిఐ వామపక్ష పార్టీలు మంగళవారం రైల్వే కోడూరు టోల్ గేట్ వద్ద సిపిఐ కోడూరు సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ, గత నెలలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేవలం 11 రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలను రూ.10కు పైగా పెంచిందని ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు సామాన్య ప్రజలపై మరింత భారం మోపుతోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరిగి ప్రజల జీవన వ్యయం అధికమవుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రవాణా ఖర్చులు పెరగడం వల్ల అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, దీంతో మధ్యతరగతి, పేద వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. మోదీ ప్రభుత్వం తన 12 ఏళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అంతర్జాతీయ పరిస్థితులను సాకుగా చూపుతోందని వామపక్ష నాయకులు ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని కారణంగా చూపుతూ ఇంధన ధరలను పెంచడం సమంజసం కాదని విమర్శించారు. ప్రజల సంక్షేమం కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మండిపడ్డారు.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగాయని, అనేక ప్రాంతాల్లో ఎరువుల కొరత ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు వ్యయం పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ రంగాన్ని ఆదుకునే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎరువుల ధరలను తగ్గించి రైతులకు అందుబాటులో ఉంచాలని, ప్రజలపై మోపుతున్న భారాలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ, సిపిఐ కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఏఐటీయూసీ నాయకులు జయ చంద్ర, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, జాన్ ప్రసాద్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి సిగి చెన్నయ్య, నెల్లపల్లి సుబ్బయ్య, ఆదాము , సిపిఐ నాయకులు సిద్దయ్య, రేణుక, చంగమ్మ, సరస్వతి, సుబ్బమ్మ, సురేషు, వెంకటయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన హనుమదక్షత ఇవాల్వింగ్ స్కిల్స్ సమ్మర్ క్యాంప్

## - హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా
## - 100 మంది పిల్లలకు ధృవపత్రాలు పంపిణీ







మదనపల్లె (ప్రజా సీమ) : హనుమదక్షత ఎవల్వింగ్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన సమ్మర్ క్యాంపు మంగళవారం దిగ్విజయంగా ముగిసింది. సంస్థ వ్యవస్థాపకులు కరమల చరణ్ తేజ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మదనపల్లి శాసనసభ సభ్యులు షాజహాన్ బాషా,జ్ఞానోదయ స్కూల్ ప్రిన్సిపాల్ కామకోటి ప్రసాద్ రావు,సెవెన్ హిల్స్ హైస్కూల్ రెస్పాండెంట్ రఘునాథ రెడ్డి,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం,ఏపీ ఎస్ యుఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత ప్రణయ్,మాజీ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాయలసీమ తెలంగాణ చైర్ పర్సన్ వేణుగోపాల్ రెడ్డి,వేదిక్ యూనివర్సిటీ యోగా మాస్టర్ డాక్టర్ శివకుమార్,శ్రీ వేదనాట్యమండలి అధినేత సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ హనుమదక్షిత ఎవాల్విన్స్ స్కిల్స్ ప్రారంభించి ఏడాదిలోపే దాదాపు 15 బ్యాచ్ పిల్లలు కంప్యూటర్ స్కిల్స్ నేర్చుకుని వెళ్లడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా ఉచితంగా చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థలో పిల్లలకు కంప్యూటర్ విద్యను అందించడంపై హనుమదక్షిత ఎవాల్వింగ్ స్కిల్స్ అధినేత చరణ్ ను అభినందించారు. జ్ఞానోదయ హైస్కూల్ అధినేత కామకోటి ప్రసాద్ రావు మాట్లాడుతూ హనుమదక్షిత ఇవాల్విన్ స్కిల్స్ వారు ఉచితంగా నిరాధారణ పిల్లలకు కంప్యూటర్ విద్యను అందజేయడంతోపాటు ప్రస్తుతం ఏఐ టెక్నాలజీని విస్తృతమైన సేవలు అందించడం ప్రశంసనీయమని కొనియాడారు. సెవెన్ హిల్స్ పాఠశాల అధినేత రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ హనుమదక్షిత ఇవాల్వింగ్ స్కిల్స్ ద్వారా కంప్యూటర్ శిక్షణ అతి తక్కువ ధరకే పట్టణం,గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు ఏఐ స్కిల్స్ నేర్పించడం గర్వకారణమన్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ మరియు అడ్మిన్ డైరెక్టర్ మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులకు కూడా ప్రతి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందించడం సంస్థలోని చిన్నారులకు ఎంతో ఉపయోగమని వారి అభివృద్ధికి కృషి చేస్తున్న హనుమదక్షిత ఇవాల్వింగ్ స్కిల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా మాజీ హ్యూమన్ రైట్స్ కమిషన్ కమిషన్ ఆంధ్ర,తెలంగాణ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,పోరుపల్లి ప్రణయ్,యోగా మాస్టర్ శివకుమార్ హనుమ దక్షత ఎవల్విన్ స్కిల్ ఈ సమ్మర్ క్యాంపులోనే యువత మరియు పిల్లలు చెడు మార్గాలు ఎంచుకోకుండా నాణ్యమైన కంప్యూటర్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ అందించి మరీ వారికి గుర్తింపుగా సర్టిఫికెట్స్ ఇప్పించడంపై హనుమ దక్షిత ఎవాల్వింగ్ స్కిల్స్ అధినేత కరమల చరణ్ తేజని కొనియాడి ప్రశంసల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా అతిథుల చేతుల మీదుగా 100 మంది విద్యార్థినీ,విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్లను అందజేశారు. చివరగా హనుమదక్షత ఇవ్వాల్వింగ్ స్కిల్స్ ఫౌండర్ కం చైర్మన్ కరమల చరణ్ తేజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే,ఇతర అతిథులను సన్మానించి జ్ఞాపికను చేయడంతోపాటు వందమంది విద్యార్థుల తల్లిదండ్రులకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సాయంత్రం అందరికీ రుచికరమైన భోజనం వడ్డించారు.

# కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

గుడివాడ: జూన్ 09 : కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం గుడివాడ మండల పరిధిలోని కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గుడివాడ ప్రధాన రహదారికి సమీపంలో చేపట్టిన పూడికతీత పనులను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని ప్రశ్నించగా, రాబోయే రెండు వారాల్లో పనులను పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, 2013 సంవత్సరం తర్వాత కొమరవోలు డ్రైనేజీకి పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం శేరిదింటకుర్రు సమీపంలో ప్రోక్లైన్ యంత్రాలతో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజీ కట్ట లోపల దిగువన విద్యుత్ స్తంభాలు ఉండటం వల్ల పూడికను తీసి కట్టపై వేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీంతో పనుల పురోగతి మందగిస్తోందని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, విద్యుత్ స్తంభాల లైన్‌ను కట్టపైకి మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పాఠశాల ఆయాపై కుల వివక్ష

## - అక్రమ తొలగింపునకు కుట్ర!




దువ్వూరు (ప్రజా సీమ) : వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని దువ్వూరు మండలం, పుల్లారెడ్డిపేట గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత 25 సంవత్సరాలుగా ఆయాగా నిష్కళంక సేవలు అందిస్తున్న జె. సుశీలమ్మ (ఐడి: ఎస్ డబ్ల్యూ 200500816003) అనే దళిత మహిళపై కుల వివక్షతో అక్రమ తొలగింపునకు కుట్ర జరుగుతోందని బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. గత 2001వ సంవత్సరంలో నాటి హెచ్ఎం అహల్యాబాయ్, స్కూల్ కమిటీ తీర్మానం మరియు ఆదేశాల మేరకు నిరుపేదరాలైన సుశీలమ్మను పాఠశాల ఆయాగా నియమించగా, నాటి నుండి నేటి వరకు పాఠశాల పరిసరాలను ఎంతో పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నిరంతర సేవలు అందిస్తోంది. తనకు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు మొత్తం ఐదుగురు సంతానం ఉన్నారని, కేవలం తాను చేసుకునే ఈ ఆయా ఉద్యోగంపై వచ్చే అరకొర జీతం పైనే తన కుటుంబం అంతా ఆధారపడి బతుకుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అయితే, గత కొద్ది నెలలుగా ప్రస్తుత హెచ్ఎం మరియు డిప్యూటీ డీఈఓ అయినటువంటి రాజగోపాల్ రెడ్డి, పాఠశాల రికార్డ్ అసిస్టెంట్ చక్రపాణిలు కావాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తూ సుశీలమ్మను విధుల నుండి తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. దళిత మహిళ అనే ఒకే ఒక్క కారణంతో ఆమెపై తీవ్రమైన కుల వివక్ష చూపిస్తూ, ఆమెను ఎలాగైనా తప్పించి, ఆ స్థానంలో హెచ్ఎం తన సొంత సామాజిక వర్గానికి చెందిన ఒక అగ్రవర్ణ మహిళను నియమించుకోవడానికి స్థానిక నాయకులతో కలిసి తెరవెనుక రాజకీయాలు నడుపుతున్నారని బాధితురాలు ఆరోపించింది. ఇందులో భాగంగానే సుశీలమ్మ సంతకం చేసే హాజరు రిజిస్టర్ బుక్కును హెచ్ఎం రాజగోపాల్ రెడ్డి ఏకంగా తన ఇంట్లోనే పెట్టుకుని, ఆమెకు సంతకం చేసే అవకాశం ఇవ్వకుండా, గత కొన్ని నెలలుగా జీతం కూడా రాకుండా తీవ్ర ఆకలి కేకల వైపు నెట్టేస్తున్నారు. ఇంతటి అన్యాయంపై ప్రశ్నిస్తే ఆమెకు "మతిభ్రమించింది", "లేనిపోనివి ఊహించుకుంటోంది" అంటూ పై అధికారులకు నిస్సిగ్గుగా తప్పుడు సమాచారం ఇస్తూ ఆమెను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ఈ అన్యాయాన్ని తట్టుకోలేక బాధితురాలు ఇప్పటికే పిజిఆర్ఎస్ (స్పందన) ద్వారా జాయింట్ కలెక్టర్ ని, జిల్లా విద్యాశాఖాధికారి ని కలిసి మొరపెట్టుకోవడమే కాకుండా, మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ని కూడా నేరుగా కలిసి తన కుటుంబ దీన పరిస్థితిని చెప్పుకొని కన్నీరు మున్నీరైంది. దీంతో తీవ్ర కక్ష పెంచుకున్న రికార్డ్ అసిస్టెంట్ చక్రపాణి, పాఠశాల సెలవు దినాలలో సైతం ఆమెపై దౌర్జన్యానికి దిగి, "మాపైనే జేసీ కి, ఎమ్మెల్యేకు కంప్లైంట్ చేస్తావా?" అంటూ నానా దారుణమైన మాటలతో దూషిస్తూ, ఉద్దేశపూర్వకంగా ఉద్యోగం నుండి తొలగించే దురుద్దేశంతో ఆమె ఇంటికి అక్రమంగా ఒక నోటీసును కూడా అంటించి బెదిరింపులకు గురిచేశారు. ప్రభుత్వ అధికారిక ఆన్‌లైన్ రికార్డులలో ఇప్పటికీ 'జె. సుశీలమ్మ' పేరే ఆయాగా స్పష్టంగా చలామణి అవుతున్నప్పటికీ, స్థానిక అధికారులు మాత్రం దళిత మహిళను బతకనివ్వకుండా, ఆమె పొట్టకొట్టేలా అరాచకాలు సాగిస్తున్నారు. తమ కుటుంబానికి ఎలాంటి ఆదరణా లేదని, ఈ ఉద్యోగమే తన పిల్లల ప్రాణాధారమని, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే విచారణ జరిపి కుల వివక్షకు పాల్పడుతున్న సదరు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు ఆయా ఉద్యోగాన్ని కాపాడి న్యాయం చేయాలని సుశీలమ్మ చేతులు జోడించి దీనంగా వేడుకుంటోంది.

# ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





(ప్రజా సీమ)గుడివాడ, ఏప్రిల్ 29: ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి నాయకత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభివృద్ధి పనుల సమీక్ష నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు రోజంతా బిజీగా గడిపారు. ఉదయం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో నేషనల్ హైవే డీఈ సత్యనారాయణ, ఏఈ శరత్ చంద్రలతో రైల్వే గేట్లపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గుడ్ మెన్ పేట పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు సూచించారు. గుడివాడ రైల్వే గేట్ల వద్ద దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపే ఈ ఫ్లైఓవర్ పనులు నిర్దేశించిన గడువులోపు చెయ్యాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని నందివాడ, గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ మండలాలకు చెందిన పలువురు బాధితులు సీఎంఆర్ఎఫ్ అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సహాయం తప్పకుండా అందుతుందనీ, అర్జీల నుంచి ఆమోదం వరకు మిగిలిన ప్రక్రియ మేమే స్వయంగా చూసుకుంటామన్నారు. దీనికోసం ప్రజా వేదికలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ కోసం బాధితులు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజా వేదికలోనే పూర్తి ప్రక్రియ చేయించడం కూటమి ప్రభుత్వం చెబుతున్న పారదర్శక పాలనకు ఆచరణ రూపంగా నిలుస్తోందనీ భరోసా ఇచ్చారు. గుడివాడ మార్కెట్ సెంటర్‌లో ఆక్రమణలు తొలగించాలంటూ అధికారులు నోటీసులు ఇచ్చారని, తమకు సహాయం చేయాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వారికి చెప్పారు. రోజురోజుకూ పెరుగుతున్న పట్టణీకరణ దృష్ట్యా, ప్రజలకు ఇబ్బంది కలిగే చోట మాత్రమే ఆక్రమణలు తొలగిస్తామని, ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం మాకు లేదనీ స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఎవరికీ నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇతర రోజుల్లో గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో మేమంతా పని చేస్తున్నాం అని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జిల్లా నాయకులు పాలంకి సారథి, గుడివాడ రూరల్, నందివాడ మండలాల టీడీపీ అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పట్టణ అధ్యక్షులు పంద్రాజ్ సాంబయ్య, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు సురే లక్ష్మీనారాయణ గాంధీ, అంగడాల సతీష్, జనసేన నాయకులు సాయన రాజేష్, వేమూరి త్రినాథ్, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు తదితరులు పలు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే రామును కలిశారు.

# కౌతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

(ప్రజా సీమ)కవుత వరం: జూన్ 9: జిల్లా కలెక్టర్ డీకే బాలాజి గుడ్లవల్లేరు మండలం కౌతవరంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎన్)ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించే దిశగా చేపట్టిన చర్యల్లో భాగంగా ఆయన పాఠశాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న పలు భవనాల నిర్మాణ పురోగతి, ఒకేషనల్ భవన నిర్మాణం కోసం మెరక చేసిన స్థలాన్ని, కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి అందుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రహరి నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గతంలో రూ.10 లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ అవసరం మేరకు అదనపు నిధులు సమకూరుస్తామని పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణం, క్రీడల భవనం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

# ప్రాణాంతకంగా మారిన మల్లాయపాలెం టూ చౌటపల్లి నేషనల్ హైవే



(ప్రజా సీమ) జూన్ 8(ముదినేపల్లి):కత్తిపూడి వెళ్ళవలసిన రహదారి గుడివాడ మీదగా ముదినేపల్లి వెళ్ళు వాహనాలు మల్లయపాలెం నుండి చౌటుపల్లి వరకు రహదారి అడుగు మేర భూమి ఎత్తు పల్లాల్తోనూ అగమ్యగోచరంగా వగుళ్ళతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొని అర్.అండ్ బి.అధికారులు తీరుపై అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికి పలు,పలు సార్లు పత్రిక కధనాలను అనుసరించి కంకర నుండి వచ్చే రద్దు దూగరని పోస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు పోస్తూన్న రద్దు,దూగర గాలికి కొట్టుకు పోతూ వాహన దారుల కళ్ల లోకి దుమ్ము,దూగర పడుతూ కళ్ళకి సమస్యలు వస్తున్నాయని,వాహనదారులు తెలియచేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మల్లాయపాలెం నుండి చౌటపల్లి వరకు శాశ్వత మైన రహదారి నిర్మాణ చర్యలు చేపట్టాలని,ప్రస్తుతం వర్షాకాలం వస్తున్నందున రహదారి మార్గం గుంటల్లో నీరు చేరి ప్రజాప్రాణ హానితో ముప్పు వాటిల్లుతుందని తీవ్ర ఆవేదనతో అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు

# పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి, యం.సి.పి.ఐ (యు) కృష్ణా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొమ్ముల సురేష్ డిమాండ్

## పెట్రోల్,గ్యాస్ ధరలపెరుగుదలకునిరసన




గుడివాడ:,(9.6.26) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధన దాహంతో పేదలపై భారాలు మోపుతున్నా యని యం. సి.పి.ఐ(యు).కృష్ణా జిల్లా కార్యదర్శి, కొమ్ముల సురేష్ అన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలపెరుగుదలకు నిరసనగా రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన కార్య క్రమంలో భాగంగా మంగళ వారం స్థానిక. శ్రీనివాస సెంటరు, మార్వాడి గుడి సెంటర్లలో జరిగిన నిరసనలలో సురేష్ మాట్లాడుతూ పెంచిన ధరలనుతక్షణమేఉపసంహరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమం లో, పి, కోటేశ్వర రావు (అడ్వకేట్) మహేశ్వర రావు, అప్పలనాయుడు, నాగరాజు, ఎస్. రాంబాబు, ఏ. చింతయ్య, వెంకటాద్రి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఐటీడీపీ అధ్యక్షుడు బొల్లా తాతారావు అకాల మరణం

## -టీడీపీ నాయకత్వం ప్రగాఢ సంతాపం





(ప్రజా సీమ)గుడివాడ, జూన్ 09: గుడ్లవల్లేరు మండల ఐటీడీపీ అధ్యక్షుడు బొల్లా తాతారావు ప్రమాదవశాత్తు మరణించడంతో టీడీపీ నాయకత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మంగళవారం సాయంత్రం కౌతవరం గ్రామంలోని ఆయన స్వగృహానికి చేరుకున్న గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మండల పార్టీ నాయకులతో కలిసి తాతారావు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాతారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు వెనిగండ్ల, కాగిత వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తాతారావు మృతి తనను తీరంగా కలిచివేసిందనీ, ఆత్మీయుడిని కోల్పోయిన బాధ కలుగుతోందనీ ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. యువ నాయకుడిగా పార్టీ బలోపేతానికి తాతారావు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి టీడీపీ శ్రేణులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. టీడీపీ కుటుంబమంతా ఆయన కుటుంబానికి భరోసాగా ఉంటామన్నారు. నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన తాతారావు మరణం బాధాకరమని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, రావి వెంకటేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కూటమి పార్టీల నాయకులు తాతారావు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, కొడాలి రామరాజు, సత్యసాయి, కౌతవరం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి - బీఎల్ఓలకు స్వయంగా శిక్షణ ఇచ్చిన జిల్లా కలెక్టర్**

**- అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




నంద్యాల, జూన్ 09: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ాజూవఎఖుశ్రీ ×త్వఅంఆజవ =వజఆంఆశీఅ - 2026) కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమ శిక్షణలో కలెక్టర్ స్వయంగా పాల్గొని బీఎల్ఓలకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ, క్షేత్రస్థాయి ధృవీకరణ విధానాలు, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలపై వివరంగా అవగాహన కల్పించారు.లి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని బీఎల్ఓలకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం ఓటరు జాబితాల రూపకల్పన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం ఎన్నికల నిర్వహణ జరుగుతుందని వివరించారు.లి

**తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు**

ఓటర్లు తప్పుడు వివరాలతో డిక్లరేషన్ ఇస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్-31 ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం లేదా అధికారిక విధుల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై సెక్షన్--32 కింద కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.లి

**ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ**

జూన్ 15 నుంచి ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం ప్రారంభమైనప్పటికీ, అప్పటి వరకు వేచి ఉండకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి అర్హ ఓటరుకు ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**రాజకీయ పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలి**

ఎన్నికల ప్రక్రియలో పనిచేసే అధికారులు పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు.

**ఓటరు నమోదు అర్హతలపై అవగాహన**

ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరసత్వం, 01-07-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కావడం, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటం వంటి అర్హతలు అవసరమని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జూలై 14 వరకు ఇంటింటి సర్వే**

జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి, ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఒకే ఫారాన్ని పునరావృతంగా డిజిటలైజ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటలైజ్ చేసిన ఫారాలపై స్పష్టమైన గుర్తింపు ఉండాలని తెలిపారు.

**ఫారమ్ తిరిగి రాకపోతే కారణాలు స్పష్టంగా నమోదు చేయాలి**

ఎన్యుమరేషన్ ఫారమ్‌లు తిరిగి రాని సందర్భాల్లో కేవలం నాలుగు కారణాలైన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ అనే వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా**

డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ఫారం--6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం--7 ద్వారా తొలగింపు, ఫారం--8 ద్వారా మార్పులు లేదా నియోజకవర్గ మార్పులు చేపట్టవచ్చని వివరించారు.

**సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా**

అన్ని క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం పూర్తి పారదర్శకతతో సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

**అవసరం లేని పత్రాలు సేకరించవద్దు**

ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, పాత ఎపిక్ కార్డు వంటి పత్రాల జిరాక్స్ కాపీలు సేకరించవద్దని సూచించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు లేదా నివాస ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి స్వీకరించాలని చెప్పారు.

**పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి**

జూలై 14లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉంటుందని ఈ మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పర్యవేక్షించాలని తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూడాలని, అవసరమైతే కేంద్రాల విభజన చేపట్టాలని తెలిపారు. అయితే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు.

**హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి**

ఏఈఆర్ఓలు అందరూ హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సిస్టమ్ గుర్తించిన లోపాలు, వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ, ఈఆర్ఓ వెంకట శివ, నందికొట్కూరు, మిడుతూరు, పాములపాడు, కొత్తపల్లి, జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల ప్రమాదాలు 20 శాతానికి తగ్గించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



బాపట్ల, (ప్రజా సీమ) : రహదారుల ప్రమాదాలు 20 శాతానికి తగ్గించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రహదారి భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ప్రమాదాలు జరిగే ప్రాంతా లలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద సంరక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గడిచిన నాలుగు నెలల్లో 116 ప్రమాదాలు జాతీయ రహదారులపై నమోదయ్యాయ న్నారు. ప్రధానంగా ఎన్ హెచ్ ఏ 16 లో మార్టూరు రాజుపాలెం వద్ద, ఎన్ హెచ్ ఏ 216 లో చిన్నగంజాం సాయిబాబా విగ్రహం వద్ద, ఎన్ హెచ్ ఏ 167 ఏ చీరాల-ఓడరేవు, పర్చూరు ఏబీవారిపాలెం వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద వేగ నియంత్రణకు డ్రమ్ములు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలు కలిసే చోట సూచిక, హెచ్చరిక బోర్డులు, జేబ్రాలైన్స్, ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఐమాక్స్ లైట్ల నిర్వహణ బాధ్యత స్థానిక పంచాయతీలు, లేదా జాతీయ రహదారులదేనన్నారు. రహదారుల వెంబడి విద్యుత్ దీపాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సి.పి.డి.సి.ఎల్ అధికారులను ఆదేశించారు. ఎన్.హెచ్ 167ఎ ఓడ రేవు వద్ద 200 మీటర్ల వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, కూడలి, రహదారి వంపులలో కాంకే మిర్రర్ ఏర్పాటు చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడిపే వారిని అడ్డుకోడానికి 16 బ్రీత్ ఎనలైజర్స్ యంత్రాలు యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. కుంకులమర్రు వద్ద జాతీయ రహదారిపైకి గేదెలు రాకుండా బ్యారికెట్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ యంత్రాంగం శిరోరక్ష ప్రాణ రక్ష కార్యక్రమాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంధన వనరులను పరిరక్షించడంలో భాగంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుతో ప్రతి సోమవారం ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి కార్యాలయ విధులకు హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రజలకు మార్గదర్శకంగా ఉండడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అన్ని రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలను అరికట్టడమే ప్రభుత్వ ఉద్దేశం, వాటిని అమలు చేయడమే అధికారుల లక్ష్యం అన్నారు. ఎన్.హెచ్.ఏ.ఐ అధికారుల సమ్మతి లేకుండా జాతీయ రహదారుల వెంట ఎలాంటి నిర్మాణాలు, వ్యాపార సంస్థలకు అనుమతులు మంజూరు చేయరాదని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు 25 శాతం నియంత్రించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాలు, పెట్రోల్ బంకులు, ఇతర కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ బాధ్యత పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలన్నారు. తద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రమాదాల నివారణకు ఎంతగానో సహకరిస్తుందన్నారు. జాతీయ రహదారులప అధికంగా ప్రమాదాలు జరిగిన 20 బ్లాక్ స్పాట్లను గుర్తించామన్నారు. ఇతర రహదారులలో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్న 78 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించామన్నారు. మొత్తం 98 ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, లైటింగ్, బ్లీచింగ్ లైట్స్, వాటర్ బార్గెట్స్ ఇతర అవసరమైన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. "శిరోరక్ష -- ప్రాణరక్ష" కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని, ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ అన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు

ఏలూరు/ ఆగిరిపల్లి, జూన్ 09: ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామ రైతుసేవా కేంద్రం వద్ద మంగళవారం మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా వడ్లమాను గ్రామం 900, ఈదులగూడెం గ్రామం 612, సగ్గూరు గ్రామం 380 మొత్తం 1892 మంది రైతులు, భూయజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. 90 శాతం పాసుపుస్తకాలు పంపిణీ చెయ్యడం జరిగిందని, మిగిలినవి త్వరితగతిన పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు యోగక్షేమాలను, ఏఏ పంటలు వేశారు దిగుబడి ఏలా వచ్చిందని తదితర వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతులు భూహక్కులు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని, అందుకు అనుగుణంగా సర్వేపూర్తి అయిన ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అధికారులు అలసత్వం, నిర్లక్ష్యం తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఒక గ్రామానికి వెళ్ళి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్ర మంత్రులు కూడా పంపిణీ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రాష్ట్రంలో, నియోజవర్గం, గ్రామాల్లో వైసీపీ పార్టీవారు తప్పుడు ప్రచారాలుచేస్తున్నారని ప్రజలు నమ్మరని, మన మంతా తిప్పికొట్టాలని అన్నారు. గత పాలకులు చిచ్చుపెట్టి భూవివాదాలు సృష్టించి, రికార్డులు తారుమారు చేశారన్నారు. ల్యాండు టైటిలింగు యాక్టు పేరిట ఓనల్ల చట్టం తెచ్చి భూమి కాజేసేందుకు గత పాలకులు ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూమి రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండు టైటిలింగు యాక్టును తక్షణం రద్దుచేసి భూమి యాజమాన్య హక్కుల్ని రక్షించామని అన్నారు. భూమి మీద్దైతే ఫోటోలు వారివి ముద్రించు కుని, పొలం సరిహద్దు రాళ్లపై కూడా బొమ్మలు ముద్రించుకున్నారని అన్నారు. రీసర్వే చేయటంతో పాటు రైతుల్ని భాగస్వాములను చేసి వివరాలను తనిఖీ చేసి, ఈకేవైసీ చేశాక పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి రైతులకు అందిస్తున్నామని అన్నారు.

## గుడివాడలో వామపక్షాల ఆందోళన -పెట్రో, డీజిల్, గ్యాస్ ధరల తగ్గింపు డిమాండ్

**విజయవాడ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద రాస్తారోకో - ట్రాఫిక్ స్తంభన**



(ప్రజా సీమ)జూన్ 9(గుడివాడ): పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం గుడివాడలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. వామపక్ష శ్రేణులు పట్టణంలో ర్యాలీ చేసి విజయవాడ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. పెరిగిన నిత్యావసర ధరలు, పెట్రో ఉత్పత్తుల ధరలను వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు.సిపిఎం,సిపిఐ నాయకులు ఆర్ సి పి రెడ్డి, గూడపాటి ప్రకాష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. "మోడీ ప్రభుత్వం పన్నుల రూపంలో 65 లక్షల కోట్లు ప్రజల నుంచి వసూలు చేసిందన్నారు. పెట్రో, డీజిల్‌లో రాష్ట్రం 30-35 రూపాయలు, కేంద్రం 20 రూపాయలు పన్ను వసూలు చేస్తుందని మండిపడ్డారు. యుద్ధ సమయంలోనూ గ్యాస్, పెట్రో, డీజిల్ కొరత లేదని కేంద్రమే చెప్పిందని, మరి రేట్లు ఎందుకు పెంచుతున్నారని నిలదీశారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై మౌనంగా ఉన్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 10 వామపక్ష పార్టీల పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టామని, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు సమరం, ఐద్వా కార్యదర్శి రజిని, ప్రజా సంఘాల నాయకుడు పంతగాని సురేష్,వామపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం




## మగాళ్లకు భారీ హెచ్చరిక

### ఈ ఫుడ్స్ తింటే తండ్రి అవ్వలేరు!..ఎంత శృంగారం చేసినా నో యూజ్

ప్రస్తుతం చాలామంది మగాళ్లను ఇబ్బంది పెడుతున్న సమస్య ఏదైనా ఉందంటే అది వీర్యకణాల సంఖ్య తగ్గదల. దీని కారణంగా పిల్లలు పుట్టే అవకాశాలు తగ్గడమే కాకుండా అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. పురుషులు ప్రస్తుతం 40 ఏళ్ల వయసు వచ్చేలోపు వీర్యకణాల సంఖ్య తగ్గుతున్నట్లు భావిస్తున్నారు. అయితే దీని వెనుక ఉన్న ప్రధాన కారణం బ్యాడ్ లైఫ్ స్టైయిల్,చెడు ఆహార అలవాట్లు. ఒత్తిడితో కూడిన పని ప్రదేశాలు, బిజీ లైఫ్ స్టైయిల్ కారణంగా చాలా మంది తమ ఆరోగ్యంపై సరైన శ్రద్ధ చూపరు. పేలవమైన ఆహారపు అలవాట్ల ప్రభావం మొత్తం ఆరోగ్యంపై, ముఖ్యంగా సంతానోత్పత్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

వివిధ కారణాలున్నా ఇదే మెయిన్ పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటానికి వివిధ కారణాలు ఉన్నాయి. ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తీసుకోవడం, ఊబకాయం, మెంటల్ హెల్త్ ప్రాబ్లమ్స్ ఇలా చాలా కారణాల వల్ల పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గిపోతుంది. అయితే వీటితో పాటు తినే ఆహారం కూడా పురుషుల స్పెర్మ్ కౌంట్ పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గకుండా ఆరోగ్యంగా ఉండాలంటే, ముందుగా అతను తినే ఆహారాలపై శ్రద్ధ వహించాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని ఆహారాలకు కూడా దూరంగా ఉండాలి. కొన్ని ఆహారాలు పురుషుల స్పెర్మ్ కౌంట్‌ను ప్రభావితం చేస్తాయి.

ఈ ఫుడ్స్ తింటే స్పెర్మ్ కౌంట్ తగ్గిపోతుంది –ఈ రోజుల్లో ఆర్గానిక్ గా పండించే పండ్లు, కూరగాయల శాతం చాలా చాలా తగ్గిపోతయింది. మనం తినే కూరగాయలు లేదా ఫ్రూట్స్ అయినా దాదాపు పురుగు మందులు వేసి పండించేవే. పురుగుమందులు వేసిన ఆహార ఉత్పత్తులను మనం సరిగ్గా కడగకుండా తీసుకుంటే అది పునరుత్పత్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేకాకుండా నాన్‌స్టిక్ వంట పాత్రలలోని కొన్ని రసాయనాలు పురుషుల సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తాయి. కాబట్టి నాన్‌స్టిక్ వంట పాత్రలలో ఎక్కువగా వండటం లేదా తినడం మానుకోండి. –ప్రాసెస్ చేసిన మాంసాహారం చాలా టేస్టీగా ఉంటుంది. కానీ ఆ మాంసాన్ని ప్రాసెస్ చేయడానికి ఉపయోగించే రసాయనాలు పురుషుల్లో వీర్య కణాల ఉత్పత్తిని ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. అందువల్ల పురుషులు తక్కువ స్పెర్మ్ కౌంట్‌ను నివారించడానికి ప్రాసెస్ చేసిన మాంసాలను తినకూడదు.

## నిద్రలో శృంగార కలలు ఎందుకొస్తాయో తెలుసా? దీని వెనుక ఉన్న మర్మం వేరే!



నిద్ర సమయంలో కలలు రావడం సర్వసాధారణం. మనసులో అణచి వేసుకున్న కోరికలే కలల రూపంలో వస్తాయని మానసికవేత్తలు చెబుతుంటారు. మనకు సాధారణంగా వచ్చే కలలో రొమాంటిక్ కలలు కూడా ఉంటుంటాయి. రోమాంటిక్ కలలు మన మనస్తత్వం, మన జీవిత అనుభవాలను ప్రతిబింబిస్తాయి. ఈ కలలు మనకు ఆనందాన్ని కలిగిస్తాయి లేదా కలవరపరుస్తాయి. అయితే నిద్ర సమయంలో రొమాంటిక్ కలలు రావడం వెనుక పెద్ద కథే ఉందని మనస్తత్వశాస్త్రం తెలియజేస్తుంది. ఈ కలలను అర్థం చేసుకోవడం వల్ల మనం మన గురించి మరింత తెలుసుకోవచ్చు. ఒత్తిడి దూరం, భయం మనస్తత్వశాస్త్రం ప్రకారం సాధారణంగా ప్రేమను కోరుకునే ఒక వ్యక్తి తరచుగా రోమాంటిక్ కలలు కంటారు. రోమాంటిక్ కలలు మనం రోజంతా ఎదుర్కొనే ఒత్తిడి ,సమస్యల నుండి మన మనస్సును దూరం చేసుకోవడానికి సహాయపడతాయి. కొన్నిసార్లు రోమాంటిక్ కలలు మన సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయి. కవులు, రచయితలు తమ కలల నుండి ప్రేరణ పొందుతారు. కొన్నిసార్లు రోమాంటిక్ కలలు మన భయాలు,ఆందోళనలను కూడా ప్రతిబింబిస్తాయి. అదేలాగంటే.. తమ రిలేషన్ విఫలమయ్యే భయం ఉన్న వ్యక్తి రోమాంటిక్ సంబంధం బ్రేక్ అయ్యే కలలు కనవచ్చు.

నచ్చినవారితో సాన్నిహిత్యం లైంగిక కోరికలకు సంబంధించి కలలు వస్తే.. మీరు ఒంటరితనంతో బాధపడుతున్నారని అర్థం. అలాగే మీకు నచ్చిన వారి సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారని అర్థం చేసుకోవాలి. స్త్రీలు నిద్రలోనే అలా శృంగారానికి సంబంధించిన కలలు వచ్చినప్పుడు తమకు తెలీకుండానే స్త్రీలు భావప్రాప్తికి గురవుతారని నిపుణులు చెబుతున్నారు. దాదాపు 40శాతం మంది మగువలు నిద్రించే సమయంలో భావప్రాప్తి పొందుతారని వారు చెబుతున్నారు. అది కలలో జరిగినప్పటికీ స్త్రీల మెదడు మాత్రం నిజంగా జరిగినట్లే ఫీలౌతుందట. వారు నిద్రించే పొజిషన్ బట్టి ఈ విషయాన్ని తెలియజేయవచ్చు అని పరిశోధకులు చెబుతున్నారు. ఆ సమయంలో స్త్రీల ప్రైవేట్ పార్ట్స్ మరింత సున్నితంగా మారతాయని తెలిపారు.

## ఉపవాసం స్పెషల్.. ఒక్కసారి తింటే జన్మలో మర్చిపోలేని రుచి,ఎలా చేయాలంటే..



**సగ్గుబియ్యం కిచిడి తయారీకి కావాల్సిన పదార్థాలు –సగ్గుబియ్యం –ఆయిల్ –వేరుశెనగ పప్పు –నిమ్మ రసం –చక్కెర –నల్ల మిరియాల పొడి –కొత్తిమీర –పచ్చిమిర్చి పేస్ట్ –బంగాళ దుంప ముక్కలు –కరివేపాకు –ఉప్పు**

సగ్గుబియ్యం తయారీ విధానం –1 కప్పు సగ్గుబియ్యాన్ని శుభ్రంగా కడిగి అందులో అరకప్పు నీళ్లు పోసి 4 గంటల పాటు నాననివ్వాలి. –తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి దాని మీద పావు కప్పు శెనగపప్పు వేసి ఎర్రగా వేయించి దాని పొట్టు తీసి కచ్చాపచ్చాగా దంచుకోండి. –ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 3 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి అది వేడయ్యాక అందులో జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. తర్వాత అందులోనే పొట్టు తీసి చిన్నగా కట్ చేసిన అరకప్పు బంగాళదుంప ముక్కలు, కరివేపాకు వేసి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. –కొంచెం మగ్గిన ఆలూలో 1 టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి పేస్ట్,రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలిపి మూత పెట్టి మగ్గించండి.

–ఆలూ మెత్తబడిన తర్వాత అందులో నానబెట్టుకున్న సగ్గుబియ్యం, 1 టీస్పూన్ చక్కెర వేసి రంగు తేలికపడే వరకు మూతపెట్టి మగ్గనివ్వండి. –తర్వాత అందులో దంచుకున్న పల్లీలు, కొత్తిమీర తరుగు, నిమ్మరసం, మిరియాల పొడి వేసి కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే రుచికరమైన సగ్గుబియ్యం కిచిడి రెడీ.




## రుచికి రుచి,ఆరోగ్యానికి ఆరోగ్యం..

### 10 నిమిషాల్లోనే ఎలా చేసుకోవాలంటే..



రుచికి రుచి,ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే ఫుడ్ కాజు చిక్కి. దీనిని కాజు పట్టి అని కూడా అంటారు. టేస్ట్ యమా రుచిగా ఉంటుంది. చాలామంది దీనిని తయారుచేయడం చాలా కష్టమేమో అని భావించి స్వీట్ షాపులలో కొనుక్కుంటారు. వాస్తవానికి దీనిని ఇంట్లోనే చాలా చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. అంతేకాకుండా కొన్ని టిప్స్ పాటించి చేస్తే స్వీట్ షాపులో లభించే కాజు చిక్కి కన్నా ఎక్కువ టేస్టీగా చేయవచ్చు. స్వీట్ షాపు స్టైల్ ని మంచిన టేస్ట్ తో కాజు చిక్కిని కేవలం 10 నిమిసాల్లోనే ఇంట్లో ఎలా చేసుకోవాలి,దీని తయారీకి కావాల్సిన పదార్థాలేంటో ఇక్కడ చూడండి.

కాజు చిక్కి తయారీకి కావాల్సిన పదార్థాలు బెల్లం–అర కప్పు జీడిపప్పు–1 కప్పు యాలకల పొడి–పావు టీ స్పూన్ నెయ్యి– 1 టీస్పూన్ నూనె నీళ్లు

కాజు చిక్కి తయారీ విధానం –ముందుగా ఒక ప్లేట్ లో కొంచెం నెయ్యి వేసి ప్లేట్ మొత్తం అది అప్లై చేసి పక్కనపెట్టుకోండి –తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ పోసి అది వేడెక్కిన తర్వాత అందులో 1 కప్పు జీడిపప్పు వేసి లైట్ గా వేయించి వాటిని ఓ ప్లేట్ లోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు స్టవ్ మీద మరో పాన్ పెట్టి అందులో బెల్లం,కొంచెం నీళ్లు పోసి బెల్లం పూర్తిగా కరగనివ్వాలి. అరిసెల పాకం కంటే కొంచెం గట్టిగా వచ్చేదాకా ఉడికించుకోండి. పాకంలోనే నెయ్యి, యాలకల పొడి వేసి కలుపుకున్న తర్వాత అందులోనే ముందుగా వేయించి పెట్టుకున్న జీడిపప్పు వేసి కలిపిన తర్వాత స్టవ్ ఆపేసేయండి. –వెంటనే ఆలస్యం చేయకుండా దీనిని ముందుగా నెయ్యి అప్లై చేసిన ప్లేట్ లో వేసి సర్దుకోండి. స్క్వేయర్ షేపులో దానిని చేసుకొని కాసేపు చల్లారనివ్వండి. –కొంచెం గోరువెచ్చగా ఉన్నప్పుడే దానిని చాకుతో మీకు నచ్చిన షేపులో కట్ చేసుకోండి. చల్లారిన తర్వాత దానిని చాకుతో చిన్నగా తీస్తే వచ్చేస్తుంది. అంతే కాజు చిక్కి రెడీ.

## ఉల్లిపాయ పులుసు



చాలా మందికి సాంబార్ లేదా పచ్చి పులుసు ఇష్టం ఉంటుంది. అవి లేకుండా ముద్ద కూడా తినని వాళ్ళు చాలా మంది ఉంటారు. మరీ ముఖ్యంగా శాఖాహార ప్రియులకు ఇది ఎంతో ఇష్టమైన వంటకం. అలాంటి పులుసులో ఉల్లిపాయ పులుసు ఒకటి. ఇది చాలా ప్రాచీనమైన వంటకం. అలాగే ఎంతో మందికి ఇష్టమైనది కూడా. ఇది సులభంగా తయారైపోయే ఒక ప్రాచీన వంటకం. దీనిని ఎలా తయారు చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**ఉల్లిపాయ పులుసు తయారీకి కావాల్సిన పదార్థాలు:** చిన్న ఉల్లిపాయలు – 15 చింతపండు – చిన్న నిమ్మపండు సైజు అంత నూనె – 3 టేబుల్ స్పూన్లు ఆవాలు – 1/2 టీస్పూన్ మెంతులు – 1/4 టీస్పూన్ కరివేపాకు – 2 రెబ్బలు ఎండుమిర్చి – 4 పసుపు – 1/4 టీస్పూన్ కారం – 1/2 టీస్పూన్ ధనియాల పొడి –1టీస్పూన్ జీలకర్ర పొడి–1/2 టీస్పూన్ ఉప్పు–రుచికి తగినంత బెల్లం – చిన్న ముక్క.

**ఉల్లిపాయ పులుసు తయారీ విధానం:** ముందుగా చింతపండును నానబెట్టి పులుసు తీసుకోండి. చిన్న ఉల్లిపాయలను పొట్టు తీసి సగానికి కట్ చేసుకోండి. స్టవ్ మీద ఒక గిన్నెలో నూనె వేడి చేసి ఆవాలు, మెంతులు, కరివేపాకు, ఎండుమిర్చి వేసి వేయించండి. ఆ తరువాత అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. అనంతరం పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి కాసేపు వేయించండి. తరువాత చింతపండు పులుసు, ఉప్పు, బెల్లం వేసి బాగా కలపండి. పులుసు చిక్కబడే వరకు ఉడకనివ్వండి. రుచి చూసుకుని, దించుకొని వేడి వేడి అన్నంలో వడ్డించుకుంటే ఎంతో రుచికరమైన ఉల్లిపాయ పులుసు సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్




## మాజీలను శత్రువులుగా చూడొద్దంటోన్న మరో మాజీ భార్య!



సెలబ్రిటీల వైవాహిక బంధాలు ముగిసిపోవడం చిత్ర పరిశ్రమలో కొత్తేమీ కాదు. అయితే విడాకులు తీసుకున్న తర్వాత కూడా ఒకరినొకరు గౌరవించుకుంటూ.. స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించడం చాలా అరుదుగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు, నిర్మాత సొహైల్ ఖాన్‌తో విడిపోయిన తర్వాత కూడా వారి మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం గురించి ఫ్యాషన్ డిజైనర్ సీమా సజ్దేహ్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. విడాకుల తర్వాత తమ మధ్య ఉన్న సంబంధం గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు.

చట్టపరంగా తాము భార్యాభర్తలుగా విడిపోయినప్పటికీ తమ మధ్య ఉన్న గౌరవం ..సత్సంబంధాలు అలాగే ఉన్నాయని స్పష్టం చేశారు. ఒకప్పుడు కలిసి జీవితాన్ని పంచుకున్న వ్యక్తితో శతృత్వం పెంచుకోవాల్సిన అవసరం లేదని.. పరిస్థితులకు అనుగుణంగా బంధాల స్వరూపం మారినా ఆప్యాయత అలాగే ఉంటుందని అభిప్రా యపడ్డారు. కుమారులు నిర్వాణ్ ఖాన్, యోహాన్ ఖాన్‌ల భవిష్యత్తు ..పెంపకం విషయంలో తామిద్దరం ఎప్పుడూ ఒకే మాటపై ఉంటామని సీమా పేర్కొన్నారు. తల్లిదండ్రులుగా తమ బాధ్యతలను నెరవేర్చడంలో విడాకులు అడ్డురాలేదని.. పిల్లల సంతోషం కోసం కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ పరిణతి చెందిన ఆలోచనా విధానం వల్లే తమ పిల్లలు కూడా ఎంతో ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరుగుతున్నారని వివరించారు. ఖాన్ కుటుంబంతో తనకున్న అనుబంధం కేవలం పెళ్లితోనే ముగిసిపోలేదని ఇప్పటికీ వారంతా తన జీవితంలో ఒక భాగమేనని సీమా సజ్దేహ్ చెప్పుకొచ్చారు. పండుగలు, ప్రత్యేక కుటుంబ వేడుకల్లో తామంతా కలిసి పాల్గొంటామని.. కష్టసుఖాలలో ఒకరికొకరు తోడుగా నిలబడతామన్నారు. విడిపోవడమనేది జీవితంలో చిన్న భాగం మాత్రమేనని దానివల్ల మిగిలిన బంధాలను తెంచుకోవాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. సమాజంలో విడాకులను పెద్ద విపత్తుగా, చేదైన ముగింపుగా చూసే ధోరణి ఎక్కువగా ఉంటుంది. కానీ సీమా సజ్దేహ్ –సొహైల్ ఖాన్ల ప్రయాణం అలాంటి ఆలోచనను మారుస్తోంది.

## 'పెద్ది' సీన్స్.. మేకర్స్ కొత్త ప్లాన్? సాధ్యమేనా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది బాక్సాఫీస్ వద్ద సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతోంది. జూన్ 4న విడుదలైన ఆ భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.315 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సత్తా చాటింది. అయితే సినిమా సక్సెస్ కొనసాగుతున్న వేళ.. ఇప్పుడు కొన్ని కీలక మార్పులు చేయబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఆడియన్స్ నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ కొత్త ప్లాన్ సిద్ధం చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సెకండాఫ్ లో రన్ టైమ్ ఎక్కువగా ఉందని, కొన్ని సీన్స్ స్టోరీ ఫ్లోను తగ్గించాయనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ పోషించిన గౌర్నాయుడు రోల్ కు సంబంధించిన కొన్ని ఫ్లాష్ బ్యాక్ సీన్స్ ను తొలగించి, రామ్ చరణ్– జగపతిబాబు మధ్య ఉండే మరికొన్ని కీలక సన్నివేశాలను యాడ్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. మేకర్స్ ప్లాన్ వేసుకోవడం ఒక ఎత్తయితే.. అది ఇప్పుడు అమలు కావడం మరో ఎత్తు. ఎందుకంటే ఇప్పటికే సెన్సార్ పూర్తి చేసుకుని థియేటర్లలో నడుస్తున్న సినిమాకు కొత్త సీన్స్ యాడ్ చేయాలంటే మళ్లీ సెన్సార్ బోర్డు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. కొత్త వెర్షన్ కు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యాకే డిజిటల్ కాపీలను థియేటర్లకు పంపించాలి. వేలాది స్క్రీన్లలో పాత వెర్షన్ ను తొలగించి కొత్త వెర్షన్ ను అప్లోడ్ చేయడం కూడా చిన్న విషయం కాదు. అందుకే ఆ ప్రచారంపై ఇప్పుడు సోషల్ మీడియాలో రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మాత్రం పెద్ద సినిమాల విషయంలో ఇలాంటి మార్పులు కామన్ అని చెబుతున్నారు. గతంలో ప్రేక్షకుల రెస్పాన్స్ ఆధారంగా కొన్ని మూవీల రన్ టైమ్ తగ్గించడం, కొన్ని సీన్స్ తొలగించడం జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయితే పూర్తిగా కొత్త సీన్స్ యాడ్ చేసి, మళ్లీ సెన్సార్ చేయించి, అన్ని థియేటర్లలో కొత్త వెర్షన్ ను ప్రదర్శించడం అనేది టైమ్ తీసుకునే ప్రాసెస్. మరోవైపు.. పెద్ది ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. వసూళ్ల పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్న సమయంలో మేకర్స్ ఇంత పెద్ద రిస్క్ తీసుకుంటారా? అనే డౌట్స్ కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రెండో వారంలోకి అడుగుపెడుతున్న వేళ నిజంగా మార్పులు చేస్తారా? లేక అది రూమర్ గా మిగిలిపోతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇప్పటి వరకు ఆ వార్తలపై మూవీ యూనిట్ నుంచి ఎలాంటి అఫిషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. దీంతో పెద్ది కొత్త వెర్షన్ నిజంగానే థియేటర్లలోకి వస్తుందా? లేక ఇది కేవలం టాక్ మాత్రమేనా? అన్నది వేచి చూడాల్సిందే. ఏదేమైనా మేకర్స్ కొత్త ప్లాన్ వేశారనేది నిజమే కావొచ్చు.. కానీ కటింగ్, కొత్త సీన్స్ యాడింగ్, రీ సెన్సార్, థియేటర్లలో రీ అప్లోడ్ వంటి పనులు ఇప్పట్లో పూర్తి కావడం అంత ఈజీ కాదనే అభిప్రాయం మాత్రం గట్టిగా వినిపిస్తోంది.

## ఇలాంటి వాళ్లు సమాజానికే ప్రమాదం.. కుక్క హత్యపై మంజరి ఫడ్నిస్ ఫైర్!



సినీ నటి మంజరి ఫడ్నిస్ చేసిన ఒక ఎమోషనల్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. తమ కమ్యూనిటీలో ఎన్నో సంవత్సరాలుగా అందరికీ సుపరిచితంగా ఉన్న ఓ కమ్యూనిటీ డాగ్‌ను దారుణంగా హత్య చేశారని ఆమె ఆరోపించారు. ఈ ఘటనపై కన్నీటి పర్యంతమైన మంజరి, జంతువులపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు మరింత కఠినమైన చట్టాలు అవసరమని ప్రభుత్వాలను కోరారు. మైకీ అనే కుక్క గత కొన్ని సంవత్సరాలుగా తమ సొసైటీలోనే జీవిస్తోందని, స్థానిక నివాసితులు దానిని ప్రేమగా చూసుకునేవారని, అప్పుడప్పుడు ఇంటికి తీసుకెళ్లి స్నానం చేయించడం, ఫుడ్ పెట్టడం లాంటి పనులు కూడా చేసేవారని తెలిపారు. అయితే ఇటీవల మైకీ కనిపించకుండా పోవడంతో సొసైటీ సభ్యులు దాని కోసం బాగా వెతకడం మొదలుపెట్టారని, పోస్టర్లు వేయడం, సెక్యూరిటీ సిబ్బందిని ప్రశ్నించడం, పరిసర ప్రాంతాల్లో గాలించడం వంటి చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదని మంజరి పేర్కొన్నారు. ఈ క్రమంలో బయటకు వచ్చిన వివరాలు తమను తీవ్రంగా కలచివేశాయని మంజరి చెప్పారు. తనకు అందిన సమాచారం ప్రకారం, మైకీ ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కొందరు వ్యక్తులు దానిపై దాడి చేశారని ఆరోపించారు. తీవ్ర గాయాలపాలైన ఆ కుక్కను అనంతరం అక్కడి నుంచి తరలించి వదిలేశారని పేర్కొన్నారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న తర్వాత తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, ఇలాంటి చర్యలు మానవత్వానికే మచ్చగా నిలుస్తాయని ఆమె వ్యాఖ్యానించారు. జంతువులపై ద్వేషం లేదా అసహనం ఉన్న కొందరు వ్యక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ప్రమాదకర పరిణామమని మంజరి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎవరికీ హాని చేయని కమ్యూనిటీ డాగ్స్‌పై ఇలాంటి క్రూరత్వం ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఒక జంతువును ఇంత దారుణంగా హింసించగలిగే మనస్తత్వం సమాజానికి కూడా ప్రమాదకర సంకేతమేనని ఆమె పేర్కొన్నారు. మైకీకి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. మంజరి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జంతు ప్రేమికులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, జంతు హింస కేసుల్లో శిక్షలను మరింత కఠినతరం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ మంజరికి మద్దతుగా నిలిచారు. జంతువుల హక్కుల కోసం పనిచేసే సంస్థలు కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించాయి. ఇటీవలి కాలంలో దేశంలోని పలు ప్రాంతాల్లో జంతువులపై హింసకు సంబంధించిన ఘటనలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన మరోసారి చట్టాల అమలు, అవగాహన కార్యక్రమాల అవసరాన్ని గుర్తు చేస్తోంది. జంతువులను రక్షించడం కేవలం జంతు ప్రేమికుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పలువురు అభిప్రాయపడుతున్నారు. మైకీ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## మినీ డ్రెస్ లో సెగలు పుట్టిస్తున్న నువేక్ష!

ఇటీవల కాలంలో సెలబ్రిటీలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత రోజుకొక ట్రెండీ అవుట్ ఫిట్ తో దర్శనం ఇస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. జెన్ జీ ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ట్రెండుకు తగ్గట్టుగా దుస్తులను ధరిస్తూ గ్లామర్ వలకబోస్తూ తమకంటూ ఒక గుర్తింపును సొంతం చేసుకుంటున్నారు. ముఖ్యంగా రోజుకొక ఫోటోషూట్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న సెలబ్రిటీలు.. అటు సినిమాలతో బిజీగా ఉన్నా.. ఇటు సోషల్ మీడియాలో మాత్రం అందాల ఆరబోత ఆపడం లేదు. ఈ క్రమంలోనే మరో బ్యూటీ మినీ డ్రెస్ లో దర్శనమిచ్చి హొయలు పోయింది. తాజాగా రెడ్ కలర్ డీప్ స్కూప్ నెక్ లైన్ తో డిజైన్ చేసిన రిబ్బెడ్ స్లీవ్ లెస్ క్రాప్ టాప్ ధరించిన ఈమె దీనికి కాంబినేషన్లో క్రీమ్ కలర్ రిబ్డ్ నిట్ షార్ట్ తో జత చేసి ఫోటోలకు ఫోజులిచ్చింది. అసలే మిల్క్ క్రీమ్ లాంటి మేని ఛాయ.. ఇందుకు తగ్గట్టుగా రెడ్ కలర్ క్రాప్ టాప్ ధరించి అందాలు ఆరబోయడంతో నెటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma